
# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

19 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

## ఐపీఎల్ హోరు..

# బెట్టింగ్ జోరు



**నేరేడుచర్ల, నవభూమి, :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంతటా ఉత్రూతలూగిస్తుండగా, ఇదే అదునుగా బుకీలు రెచ్చిపోతున్నారు. బెట్టింగ్ ఊబిలోకి యువతను దింపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. ఈ మాయాజూదంలో అత్యాశకు పోయినవారు అప్పుల పాలై ఆస్తులు అమ్మకుంటున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన యువత సుమారు కోటి రూపాయల వరకు ఐపీఎల్ బెట్టింగ్‌లో పోగొట్టుకున్నట్లు తెలుస్తున్నది. నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్‌నగర్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు సుమారు రూ.40 లక్షలు నష్టపోయినట్లు ప్రచారం జరుగుతున్నది. మేళ్లచెరువు చెందిన కొందరు కోదాడ వెళ్లి బెట్టింగ్‌లో పాల్గొంటున్నట్లు సమాచారం. హుజూర్‌నగర్ పట్టణంలోనూ చాప కింద నీరులా వ్యాప్తిస్తున్నది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కోట్ల రూపాయల్లో బెట్టింగ్ దందా సాగుతున్నది.గ్రామాలకూ విస్తరణ ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. గతంలో నగరాలు, పట్టణాలకే పరిమితమైన క్రికెట్ బెట్టింగ్‌ను స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ ఆధారంగా చిన్న చిన్న గ్రామాలకూ విస్తరించారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా ఊబిలోకి లాగుతున్నారు. లాడ్జీలు, హోటళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇండ్లు, కేఫ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లు అడ్డాగానూ బెట్టింగ్ దందా సాగిస్తున్నారు. జిల్లాల వారీగా బుకీలు చక్రం తిప్పుతుండగా, పలు ప్రాంతాల్లో సబ్‌బుకీలను ఏర్పాటుచేసుకుని యువత, కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారు. బెట్టింగ్ పాల్గొన్న వ్యక్తి ఓడిపోయి డబ్బులు కోల్పోయినా, వడ్డీకి అప్పులు ఇచ్చి మరీ ఆడిస్తూ పీల్చిపిప్పి చేస్తున్నారు.మ్యాచ్‌లో ప్రతి అంశాన్ని బుకీలు బెట్టింగ్‌గా మలుస్తున్నారు. ఫోర్, సిక్స్, హాఫ్ సెంచరీ, సెంచరీ అంటూ బ్యాట్స్‌మన్‌పై, బౌలింగ్‌లో ఏ ఓవర్‌లో ఏ బ్యాట్స్‌మన్ అవుట్ అవుతారు? అని పందేలు కాస్తున్నట్లు తెలుస్తున్నది. మ్యాచ్ స్వరూపాన్ని బట్టి ఒంటి చేత్తో ఆటను మార్చగలిగే సత్తా ఉన్న బ్యాట్స్‌మన్లు, బౌలర్లపై వేలల్లో బెట్టింగ్ నడుపుతున్నట్లు సమాచారం.బెట్టింగ్ సాగుతున్నదిలా.. ఈ బెట్టింగ్ వ్యవహారంలో బుకీ, ఫంటర్‌కు మధ్య పరిచయం ఉండదు. ఆన్‌లైన్ ఖాతాల ద్వారా లావాదేవీలు సాగుతున్నాయి. బుకీలు ఎవరి కంటే వారికి అవకాశం ఇవ్వరు. వారి పరిధిలోని ఏజెంట్లు, నమ్మకం ఉన్న సభ్యుడు సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఇలా బెట్టింగ్‌కు అర్హత పొందిన వారిని ఫంటర్ అంటారు. బుకీ అకౌంట్‌లో కొంత డబ్బును జమ చేసిన రోజు నుంచే ఫంటర్‌కు బెట్టింగ్‌లో పాల్గొనే చాన్స్ ఇస్తారు.మ్యాచ్ ప్రారంభమ్యే సమయానికి అరగంట ముందు ఎంత మంది ఫంటర్లు బెట్టింగ్‌కు దిగుతారో ఫోన్ చేసి బుకీకి తెలుపుతారు. గెలుపొందిన తర్వాత బుకీ మరుసటి రోజు బ్యాంక్ సమయానికి, లేదా యూపీఐల ద్వారా ఫంటర్ ఖాతాలో డబ్బు జమ చేస్తారు. ఒకవేళ ఫంటర్ ఓడిపోతే వారు కూడా అదే తరహాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆ ఫోన్ నెంబర్లు, వాట్సాప్ బంద్ చేసి మరుసటి రోజు మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆన్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు

# చెక్కులు పంపిణీ

◆ చెక్కులు పంపిణీ చేసిన పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట నవభూమి,** ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గం చెందిన వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు 15 మందికి ఆరు లక్షల 88000/- సీఎం.ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సీఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యాధునిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలోనే 1000కోట్ల సీఎం.ఆర్ ఎఫ్ రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని, కానీ 10 సంవత్సరాలలో టి.ఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. సిఎం.ఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని అన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని అన్నారు సీఎం. ఆర్ ఎఫ్ పథకం ద్వారా నిధుల విడుదలకు సహకరించిన జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ ఎం.పీ రఘువీరారెడ్డి, లకు ధన్యవాదములు.తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలియజేశారు.లబ్ధిదారుల వివరాలు, ఏరుకొండ శ్రీను ఏపూరు,తిరుపతి వెంకన్న కందగట్ల, ముప్పారపు నాగరాజు సూర్యాపేట, లూనావత్ కృష్ణ రాజు నాయక్ తండ, బొడ్డు జయమ్మ రామచంద్రపురం, ధారావత్ వీరన్న జగ్రామ్ తండా, ఈగ ఉపేంద్ర రామచంద్రపురం, దున్నక నరసయ్య సూర్యాపేట, వహీం బేగం సూర్యాపేట, దారావత్ కోటమ్మ దుబ్బ తండా, దారావత్ భారతి దుబ్బ తండా, ఆలయం వెంకన్న బాలె%శీ%మ్ల, పర్వతం నాగయ్య చారి సూర్యాపేట, మడిపిడిగా పద్మ, సూర్యాపేట, మహమ్మద్ అన్వర్ సూర్యాపేట, వారుగా వివరాలు తెలియజేశారు.

# నూతన చలివేంద్రం ప్రారంభం



2

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలి



2

# వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ, రద్దు చేయాలని కోరుతూ మసీదుల ముందు నిరసన





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 18:-** మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని మస్జిద్ లలో వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఇస్లాంపుర హనిఫాగని మస్జిద్, బంగారుగడ్డలోని అక్బర్ సిద్దిక్ మస్జిద్, తాళ్లగడ్డలోని మొహమ్మదియా మస్జిద్, గౌస్ నగర్ లోని ఆబిదా కరీం మస్జిద్ లలో నమాజ్ అనంతరం ఆయా మసీదుల ముందు కమిటీ ప్రతినిధులు, ఇమామ్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టంను వెంటనే రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ బడా పెట్టుబడి దారులకు అప్పగించడానికేనని వారన్నారు. వెంటనే ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసి వక్ఫ్ ఆస్తులను ముస్లింల సంక్షేమానికి వినియోగించాలని వారన్నారు.

# సతీష్ మ్యూజిక్ అకాడమీకీ డప్పులు బహుకరించిన డా. మద్దెమడుగు సైదులు



**గరిడేపల్లి నవభూమి** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీకీ మండల కేంద్రంలోని పొనుగోడు గ్రామానికి చెందిన క్రీ,, శే,, మద్దెమడుగు గురవయ్య జ్ఞాపకర్థంనా అయన కుమారుడు డా,, మద్దెమడుగు సైదులు శోభ దంపతులు 15వేల రూపాయలు విలువైన 20డప్పులను సతీష్ మ్యూజిక్ అకాడమీ వారికీ అందజేశారు. కళారంగంలో పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలను డా,, మద్దెమడుగు సైదులు అభినందించారు. సతీష్ మ్యూజిక్ అకాడమీ వారికీ ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తున్న డా,, మద్దెమడుగు సైదులు నీ డాక్టరేట్ పొందిన సందర్భంగా బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జాతరలా తరలిరావాలి

**రాజాపేట, ఏప్రిల్ 18 :** వరంగల్ ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే 25 వసంతాల వేడుకకు బీఆర్ఎస్ శ్రేణులు జాతరల తరలిరావాలని మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని చెల్మెడి ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ మండల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రజతోత్సవ సభకు కాంగ్రెస్ నాయకుల గుండెలు అదిరేలా భారీగా తరలిరావాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను గడప గడప వివరిస్తూ సభకు జన సమీకరణ చేయాలని కోరారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తుంటే కేసులు పెట్టి గొంతులో నొక్కుతున్నారని ఆరోపించారు. పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మదర్ డైయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, నాయకులు పందిలా భాస్కర్ గౌడ్ ,కృష్ణ ఠాగూర్, ధర్మేందర్ సింగ్, కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్, రెడ్డబోయిన రాజు, చెరువు కనకయ్య, నాగరాజు, భగత్ సింగ్, ఉప్పలయ్య, లక్ష్మణ్ నాయక్, భోగ హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన చలివేంద్రం ప్రారంభం

◆ వేసవి చలివేంద్రాన్ని ప్రారంభించిన కల్మల్ చెరువు గ్రామ ప్రత్యేక అధికారి సురేష్







**కల్మలచెరువు నవభూమి,** ఈరోజు ఉదయం కల్మలచెరువు, కెనరా బ్యాంకు దగ్గర లికల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో..శ్రీ తరుణి కారు డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో.. ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రంలి ప్రారంభించడానికి..ముఖ్య అతిధిగా లికల్మల్ చెరువు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తాళ్లూరి సురేష్ విచ్చేసి,లి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత కమిటీ సభ్యుల చేతుల మీదుగా మంచినీళ్లు అందజేసి దాహార్తిని తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా.. కల్మల్ చెరువు గ్రామ ప్రత్యేక అధికారిని శాలువతో సన్మానించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా.. కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య మాట్లాడుతూ..లి గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకొని చల్లని నీళు తాగి దప్పిక తీర్చుకోవాలనీ అన్నారు.రోజురోజుకు ఎండ తీవ్రత బాగా పెరగడం వలన ప్రజలు వేసవి తాపానికి వేడిమికి గురి అవుతున్నారనీ, వేసవికాలంలో అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలు.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరమైనది అన్నారు. అదేవిధంగా ప్రజలు, ప్రయాణికులు బయటికి వచ్చినప్పుడు మరియు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.వేసవికాలంలో ప్రజలకు, దాహార్తిని తీర్చడం కొరకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో..గ్రామ అభివృద్ధి కమిటీ ఫౌండర్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగశేఖర్, కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాలెన వెంకటకృష్ణ, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్, కమిటీ మహిళా ప్రెసిడెంట్ అనంత్ ప్రమీల, లావణ్య కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు రువ్వ నరసయ్య, గోపి అర్జున్, గ్రామస్తులు అనంత్ వెంకన్న, పోతురాజు చిన చంద్రయ్య, బచ్చలకూరి కవిరాజ్, బచ్చలకూరి శ్రీను, గుర్రం సీతారాం రెడ్డి, బొల్లగాని హుస్సేన్,మూలగుండ్ల వీరారెడ్డి,అలుగుబెల్లి సైదిరెడ్డి, బెజ్జం పిచ్చయ్య, కోల్లపూడి భూషాలు,అమరవరపు మట్టయ్య,బచ్చలకూరి సైదయ్య, అనిల్ మగత నాయక్ మరియు గ్రామ ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీసుకొచ్చిన

# భూ భారతి యాప్‌ను సిపిఐ స్వాగతిస్తోంది

◆ పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి



**గరిడేపల్లి నవభూమి** ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం చేసే చట్టాలను అధికారులు నిజాయితీ తో అమలు చేస్తేనే భూ భారతి తో సహా ఏ చట్టం అయినా విజయవంతం గా అమలు అవుతుందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన ఈ రోజు గడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం అని ధరణి యాప్ ను తీసుకొచ్చి రెవెన్యూ అధికారులకు విశేష అధికారాలను ఇస్తే వారికి ఇష్టం వచ్చిన విధంగా ధరణి యాప్ లో పట్టేదారుల పేర్లను మార్పులు చేర్పులు చేసి రైతులతో ఆటలు ఆడుకున్నారని, ధరణి యాప్ కారణంగా అనేక మంది రైతులు భూములు కోల్పోయి ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, రెవిన్యూ అధికారులు, అప్పటి %ఎ=హా% లు తమ అక్రమ సంపాదన కోసం సర్వే నెంబర్లలో వున్న విస్తీర్ణం కూడా, పెంచి పట్టాలు ఇచ్చినారని, సర్వే నెంబర్లలో భూమి తక్కువ, పట్టేదారులు ఎక్కువగా వున్నారని, వాటన్నిటిని సరి చేయాలని, పైసలు ఇచ్చిన వారికి,తమకిష్టం వచ్చిన విదంగా దొంగ పట్టాలు చేయటం వలన, పొజిషన్ పై వున్నా పట్టా లేకుండా చాలా మంది రైతులు పోయినారని వాటన్నిటిని సరి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూభారతి యాప్, గత ప్రభుత్వ ధరణి యాప్ మాదిరిగా కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి చరిత్ర లో నిలిచి పోయే విదంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలి



**రాజాపేట నవభూమి, :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాల్నారు.ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని కోరారు. అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకాలా ఉపేందర్, బ్యాంక్ సీఈఓ సిల్వర్ శేఖర్, మాజీ ఎంపిటిసి బుడిగే రేణుక, రైతులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డికి అభినందనలు



**కోదాడ ఏప్రిల్ 18(నవభూమి ప్రతినిధి)** నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా బోకేలతో అభినందనలు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండాపూర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సులోచన రావు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై యధాస్థితి కొనసాగిస్తూ..

## సుప్రీంకోర్టు ఆదేశాల పట్ల ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారూఖ్ హర్షం



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 18:-**వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా స్టే విధించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ధన్యవాదాలు తెలుపుతూ, నల్ల చట్టానికి స్టే విధించడం పట్ల ఆలిండియా మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్ హర్షం ప్రకటించారు. శుక్రవారం ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 5న భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుకుంటూ ఈ చట్టాన్ని, ఆర్టికల్ 26 ఆర్టికల్ 28 ఆర్టికల్ 30 ఆర్టికల్ 18 ప్రకారం రద్దు చేయాలని కోరారు. అలాగే భారతదేశ సార్వభౌమత్వాన్ని, లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకుంటూ ఇలాంటి నల్ల చట్టాలను రాబోయే రోజుల్లో వ్యతిరేకించాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశంలో కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, హాజీ బాబా, కరీం, నవాజ్ పాల్గొన్నారు.

# రామాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ నెలకుంటి సత్యం పూజలు

**మునుగోడు నవభూమి,** : మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో సీతారామాంజనేయ స్వామి ఆలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వారివెంట చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ధోటి నారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు ఏనుగు రమణారెడ్డి, జాజుల స్వామి గౌడ్, పంతంగి స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

## రజతోత్సవ సభకు

# గులాబీ దండు కదం తొక్కాలి



**యాదగిరిగుట్ట, నవభూమి,** : బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు గులాబీ దండు కదం తొక్కాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి లక్షలాదిగా తరలివెళ్దామన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరుకాపు సత్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ భయాన్ని నిజం చేసేవిధంగా అన్ని రాష్ట్రాల్లో గులాబీ జెండా ఎగురవేసే రోజులు ముందే ఉన్నాయన్నారు. అనేక పార్టీలు వస్తాయి.. పోతాయని, బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలతోనే కలిసి ముందుకెళ్తుందని చెప్పారు. పట్టిన జెండాను విడువకుండా ప్రజలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించిన కేసీఆర్.. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలు మనదగ్గర అమలు చేశారన్నారు. పదేండ్ల పాలనలో తెలంగాణకు దేశంలోనే అగ్రభాగాన నిలబెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే జల కళ ఉట్టిపడిన చెరువులు, కుంటలు, కాల్వలు నేడు ఎండిపోయి కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు నీళ్లు లేక రైతులు దెబ్బతిన్నారన్నారు. కేసీఆర్ హయాంలో సాగు, తాగునీటికి ఏనాడూ ఇబ్బంది లేదన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయమని తెలిపారు. తెలంగాణ కోసం అనునిత్యం పరితపించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, అందుకే ప్రజలు తమ ఇంటి పార్టీగా అక్కున చేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. అబద్ధాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డిని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీపై జనంలో విశ్వాసం మరింత పెరిగిందన్నారు. గ్రామగ్రామాన ప్రజలు మళ్లీ కేసీఆరే సీఎం కావాలని అంటున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. రజతోత్సవ సభకు నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు కాల్నే అయిలయ్య, ఎర్ర పోచయ్య, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి,మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్, నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముక్కెర్ల సతీశ్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, పల్లెపాటి బాలయ్య, బైరగాని పుల్లయ్య, మార్కెట్ మాజీ డైరక్టర్ బూడిద అయిలయ్య, బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడె మహేందర్, కళ్లెం స్వాతి, ఆవుల సాయి, రేపాక స్వామి, రేపాక రమేశ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అహ్మద్ పాల్గొన్నారు. రజతోత్సవ సభ కోసం ఎదురుచూస్తున్న జనం బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే కేసీఆర్ పాలనలో సంతోషంగా గడిపామని, మళ్లీ కేసీఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. రజతోత్సవ సభను కలిసికట్టుగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ మార్పు అంటే ఎంతో గొప్పగా ఉంటుందని భావించిన ప్రజలు తీవ్రంగా మోసపోయామని బాధపడుతున్నారని పేర్కొన్నారు. రుణమాఫీ, రైతుభరోసాపై చర్చకు సిద్ధమని కేటీఆర్, హరీశ్‌రావు సవాల్ విసిరితే సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికీ ఉలుకూ పలుకు లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఏం మాట్లాడతారనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొందన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి ఈ సభ ధైర్యాన్నిస్తుందని తెలిపారు.

**కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష :** క్యామ మల్లేశ్ కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిలదీయాలన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను అరిగోస పెడుతున్నదన్నారు. వారి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పదేండ్లు వెనక్కి పోయిందని తెలిపారు. 27న జరిగే రజతోత్సవ సభకు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

# బొల్లవానికుంట కబ్జా

**యాదగిరిగుట్ట, నవభూమి,** : యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలోని బొల్లవాని కుంటను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లగొడుతున్నాడు. మట్టితో పూడ్చి మొత్తం కుంటను చదును చేశాడు. గౌరాయిపల్లి నుంచి సాదువెల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఐదెకరాల విస్తీర్ణంలో బొల్లవానికుంట ఉంది. ఈ కుంట ఆధారంగా బోర్లు, బావుల్లోని నీటితో చుట్టుపక్కల రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. కాగా, సదరు కాంగ్రెస్ నేత ఇటీవల కుంటకు సంబంధించిన కట్టను ధ్వంసం చేసి, మొత్తం ఐదెకరాల విస్తీర్ణంలో ఉన్న కుంటను మట్టిని నింపి చదువును చేశాడు. ఇదంతా బాహాటంగా జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని చుట్టపక్కల రైతులు వాపోతున్నారు. ఈ కుంట లేకుంటే మా భూములు పడావు పడుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన ముఖ్య ప్రజాప్రతినిధి అండదండలు చూసుకుని ఇష్టారాజ్యంగా కుంటను కబ్జా చేస్తున్నాడని మండిపడుతున్నారు. కాగా, బొల్లవానికుంట ధ్వంసం చేయడంతోపాటు కబ్జా చేశారని యాదగిరిగుట్ట ఇరిగేషన్ శాఖ ఈఈ అశోక్ ఆనంద్ ఈ నెల 8న జిన్నా సాగర్‌రెడ్డి అనే వ్యక్తిపై యాదగిరిగు ట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినా నేటికీ పోలీసులు అతడిపై కేసు నమోదు చేయలేదని రైతులు వాపోతున్నారు. అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధి అండదండలు ఉండడంతో పోలీసులు జంకుతున్నట్లు ఆరోపిస్తున్నారు. పోలీసులు స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం గత నెల 21న బొల్లవాని కుంట పరిశీలనకు వెళ్లాం. కుంట కట్టను పూర్తిగా ధ్వంసం చేసి చదును చేశారు. ఆ పక్కనే భూమి ఉన్న జిన్నా సాగర్‌రెడ్డి కబ్జా చేసినట్లు మా విచారణలో తేలింది. కుంటను తిరిగి పునరుద్ధరించాలంటూ అతడికి రెండు వారాలు గడువు ఇచ్చాం. ఫలితం లేకపోవడంతో పోలీసులకు అన్ని ఆధారాలతో ఈ నెల 8న ఫిర్యాదు చేశాం. పోలీసులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ ఫిర్యాదు చేస్తాం.



# ప్రపంచ ప్రజల క్షేమం కోసమే ప్రాణత్యాగం

## భక్తి శ్రద్ధల మధ్య గుడ్ ఫ్రైడే వేడుకలు

## నిర్మల మాత చర్చి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు



**సూర్యాపేట నవభూమి,** ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోరే ఏసుక్రీస్తు సిలువపై మరణం పొందాడని నిర్మల మాత పుణ్యక్షేత్రం విచారణ గురువులు రేవరేండ్ ఫాదర్ పసల మరియన్న పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శు క్రవారం సూర్యాపేట పట్టణంలోని నిర్మల మాత చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిసి ఉండాలని ఏసు ప్రభువు కాంక్షించినట్లు పేర్కొన్నారు. తాను శిలువపై మరణం పొంది ప్రజలను పాపుల నుండి విముక్తులను చేశారని కొనియాడారు. తాను ఏ నేరం చేయకున్నా తనకు అన్యాయంగా సిలువ శిక్ష వేసిన సంతోషంగా భరించిన మానవాళి శ్రేయస్సు కోరుకున్న గొప్ప భగవానుడు క్రీస్తు ప్రభువు అని కొనియాడారు. అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు జీసస్ వేషధారణ శిలువతో నిర్మల్ మాత దేవాలయం నుండి అంబేద్కర్ బొమ్మ శంకర్ విలాస్ సెంటర్ కొత్త బస్టాండ్ మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసుకుంటూ నిర్మల్ హాస్పిటల్ లోని కల్వరికొండ వద్దకు చేరుకొని యేసు శిలువ దానికి సిలువ ఘట్టం కార్యక్రమం నిర్వహించారు. జీసస్ గా రేకల ఆల్ ఫోన్స్, భరత్ గా రేకల వినయ్, ఫిలాతుగా పల్లె ప్రకాష్, పరిశీలుగా పల్ల చక్రధర్, బట్టల పాము శెట్టి బాలశౌరి, మాదాస్ మిల్కీ రాజ్, గోపి కిరణ్, గాబ్రియల్ గా పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బాలజాన్, నిర్మల్ మాత దేవాలయ కౌన్సిలర్ సభ్యులు మర్రెడ్డి, వల్లమళ్ల బాలస్వామి, నాగటి ఏసుదాసు, పాండురంగీ, బాలరాజు, బందా శ్యామ్, పట్టేటి బాలశౌరి, పిండిగా అజయ్, నిర్మల సిస్టర్స్ ,ఏవీ.ఎం సిస్టర్స్, నిర్మల మాత గాయక బృందం మరి అన క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలే సినిమాను విడుదల చేసేందుకు సెన్సార్ బోర్డ్ అనుమతించాలి

**కోదాడ నవభూమి, :** కుల వ్యవస్థ, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలేపై తీసిన పూలే సినిమాను ఎలాంటి సెన్సార్ లేకుండా యథాతథంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు, సంస్థ బాధ్యులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోదాడ బస్టాండ్ ఎదుట గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడారు. బ్రాహ్మణ ఫెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందన్నారు.అయితే చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ సినిమాను నిర్మించామని మూడు వేల ఏళ్ల పాటు శూద్రులు, చండాలురు అనే పేర్లు తగిలించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుందన్నారు. తమ స్వార్థం కోసం కులం, మతాన్ని వాడుకున్న మనువాదుల దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన ధీశాలి పూలే అని బ్రాహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారని పేర్కొన్నారు.నాడు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే దళితుల విద్య కోసం ఎన్నో అవమానాలను భరించి అవిశ్రాంతంగా సమాజ హితం కోసం పని చేశారని పేర్కొన్నారు. ఇలాంటి సినిమాను సెన్సార్ లేకుండా విడుదల చేయాలని వారు డిమాండ్ వేదిక. కార్యక్రమంలో ముత్తవరపు రామారావు, పంది తిరుపతయ్య. రామ నరసయ్య, బడుగుల సైదులు, భిక్షం, హరి కిషన్ రావు, నరసింహారావు, ఉదయగిరి పట్టాభి రెడ్డి, నరేష్ మురళి, రాధాకృష్ణమూర్తి, గోపాల్, బాబు పాల్గొన్నారు.

# ఘనంగా పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలు




**మునుగోడు నవభూమి, :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మునుగోడు నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకలలో పార్టీ శ్రేణులు, నాయకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. మునుగోడు మండల నాయకులు నేతృత్వంలో జరిగిన వేడుకలలో భారీ గజమాల వేశారు. అనంతరం ఆంగ్ల అక్షరాలతో ఏర్పాటుచేసిన భారీ కేకును పాల్వాయి స్రవంతితో కట్ చేయించి అభిమానులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ జీవితంలో కొన్ని మధురానుభూతులు ఎప్పటికీ మర్చిపోలేనివన్నారు. మునుగోడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపించే ఆప్యాయత, అనురాగాలు కూడా అలాంటిదే అన్నారు. ప్రతి కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ వారి ప్రేమకు సర్వదా దాసోమన్నారు. ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, పోలగోని సైదులు గౌడ్, పాల్వ వెంకటరెడ్డి, గజ్జల బాలరాజు గౌడ్, సురేష్, ఉదయ్ కుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలోనూ ఉత్సాహంగా పాదయాత్ర



**భువనగిరి నవభూమి, :** బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర ఎర్రటెండలోనూ ఉత్సాహంగా సాగింది. ఈ నెల 15న మత్స్యగిరిలో ప్రారంభమైన యాత్ర గురువారం భువనగిరి, రాయగిరి మీదుగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్దకు చేరుకున్నది.ఈ సందర్భంగా భువనగిరిలో జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ప్రజల పార్టీ అయిన బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.అనంతరం రాయగిరి వద్ద మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామియాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లమల్ల కృష్ణ, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బురగు నవీన్, కార్యదర్శి ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర, నాయకులు సామ రాజేందర్‌రెడ్డి, సందెల సుధాకర్, కుతాడి సురేశ్, కృష్ణ, బూరుగు నవీన్, శిగవెంకట్, నాగారం ప్రశాంత్, అవినాశ్, కృష్ణ, ప్రవీణ్, రవికుమార్, గాజుల నవీన్, హరీశ్, మనోహర్, నరేశ్ పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తరించాలి

**రామగిరి, నవభూమి, :** ప్రైవేట్ టెలికాం సంస్థలతో పోటీపడుతూ, నూతన ఒరవడిని అందిపుచ్చుకుంటూ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలు మరింత విస్తరించాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి ఆయన హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ, కొండ ప్రాంతాలకు బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించాల్సి ఉందన్నారు.మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు, ఉద్యోగులు, క్షేత్రస్థాయి సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు.

# బిర్యానీలో ఈగ.. రూ.5 వేల జరిమానా

**సూర్యాపేటనవభూమి, :** హెూటల్ యాజమాన్యాలు ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడితే కఠిన చర్యలు తీసుకుంటా మని మునిసిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లి వద్ద గల హంగ్రీ బర్డ్స్ బిర్యానీ సెంటర్‌లో బిర్యానిలో ఈగ వచ్చినట్లు కస్టమర్ ఫిర్యాదు చేశారు. దీంతో తనిఖీలు నిర్వహించి యాజమాన్యానికి రూ. 5000 జరిమానా విధించారు. హెూటల్ నిర్వాహకులు నాణ్యతతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ సీహెచ్. శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించొద్దు



**చౌటుప్పల్ నవభూమి, :** దళారులకు ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన ఉబ్బు వెంకటయ్య అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు ధాన్యం శుభ్రం చేసే అధునిక యంత్రాన్ని ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన ఉబ్బు వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన చింతల దామోధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు అసెంబ్లీ ఇనచార్జ పబ్బు రాజుగౌడ్, తహసీల్దార్ హరికృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన ఆకుల ఇంద్రసేనారెడ్డి, సెక్రటరీ వి.రవీందర్‌రెడ్డి, ఏవో నాగరాజు, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన బి.మురళి, మొగుదాల రమేష్, పీఏసీఎస్ సెక్రటరీ వై.రమేష్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు వేశారు..మట్టి పోయడం మరిచారు

**తుర్కపల్లి, నవభూమి,** గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లతో ప్రజలు నరక యాతనపడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకుగాను ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్లు వేసి వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తోంది. అందులో భాగంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఎస్‌డీఎఫ్, పంచాయతీరాజ్‌శాఖ, ఎనఆర్‌ఈజీఎస నిధులు ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు సీసీ రోడ్లు వేస్తున్నారు కానీ ఆ రోడ్లకు ఇరువైపులా(రోడ్డు సైడ్ బర్మ్మలకు) మొరం మట్టి పోయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుర్కపల్లి మండలం ముల్కలపల్లి ఎస్సీ కాలనీ ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని గంగరాం తండా, జేతిరాం తండా, కీమ్యతండ, బోజ్యతండాలో సీసీ రోడ్లు చేపట్టేందుకుగాను 2014లో ఎనఆర్‌ఈజీఎస నిధుల ద్వార సుమారు రూ.30.50లక్షలు మంజూరు చేయగా ఆ నిర్మాణ పనులకు అప్పటి ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. కానీ అప్పటి నుంచి నేటి వరకు రోడ్డు సైడ్ బర్మ్మలకు మొరం మట్టి పోయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు రోడ్డుపై వెళుతున్నప్పుడు రోడ్డుకు పగుళ్ల వచ్చి ధ్వంసమవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లకు రోడ్డు బర్మ్మలకు మొరం మట్టి పోయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

